COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 16 జూలై, 2022.

## వరద బాధితులకు అండగా నిలబడండి
## పార్టీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు సిపియం విజ్ఞప్తి

కనీవినీ ఎరుగని రీతిలో పరవళ్లు తొక్కుతున్న గోదావరి వరదలకు లక్షలాది మంది జనం నిరాశ్రయులయ్యారు. పోలవరం మునక ప్రాంతాల్లోని ప్రజలు దిక్కుతోచని స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కొండలు, గుట్టల మీదకు ఎక్కారు. లంక గ్రామాలు పూర్తిగా నీళ్ళలోనే మునిగిపోయాయి. ఈ స్థితిలో ఆపదలో ఉన్న ప్రజలకు సిపిఐ(యం) పార్టీ అండగా నిలబడుతుంది. ఎక్కడికక్కడ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండి ఆదుకోవాలని పార్టీ కోరింది. ప్రజలతోపాటు కార్యకర్తలు కూడా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజాసేవ మిన్నగా భావించి గతంలో ఇలాంటి సందర్భాల్లో సేవా, సహాయ కార్యక్రమాల్లో అండగా ఉన్న చరిత్ర సిపిఐ(యం)ది. ఈ ఆపద సమయంలో కూడా సుందరయ్య స్ఫూర్తితో ఇప్పటికే కార్యకర్తలు ప్రజలకు అండగా ఉన్నారు. జిల్లా నాయకత్వాలు కష్టపడి పర్యటనలు చేసి ప్రజలకు ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వ సహాయం ప్రజలకు సరిగ్గా అందేటట్లు చూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల సహాయంతో ప్రజలకు సకాలంలో ఆహారం, మంచినీరు, తదితర సామాగ్రి అందేలా చూడాలి. సహాయ సహకారాలకు అధికారులపై ఒత్తిడి తేవాలి. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు చేర్చే పని చేయాలి.

### తక్షణ సాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్

అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికపై కదిలేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గత నాలుగు రోజులుగా భారీ వరదలతో రెండు తెలుగు రాష్ట్రాలూ అతలాకుతలమవుతున్నప్పటికీ కేంద్రం నుండి కనీస స్పందన లేకపోవడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బృందాలను పంపి నష్టం అంచనా వేసి ఆదుకోవాలని, విపత్తు సహాయ నిధి అందించాలని, ప్రధానమంత్రి స్వయంగా వరద ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతున్నది.

### ముంపు ప్రాంతాలలో సిపియం బృందాల పర్యటన

ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలు 17,18 తేదీలలో 3 బృందాలుగా పర్యటిస్తారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 17వ తేదీ సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, తదితరులు పర్యటించనున్నారు. కోనసీమ లంక గ్రామాల్లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.జమలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య తదితరులు, చింతూరు, వి.ఆర్.పురం తదితర మండలాల్లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, మంతెన సీతారాం పర్యటిస్తారు.

వరద ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర ప్రజలంతా అండగా నిలబడాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

J. Jayaram

(జె.జయరాం)

ఆఫీసు కార్యదర్శి

సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం తరపున